విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230
# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ శుక్రవారం 11 ఏప్రిల్ 2025 పేజీలు : 7 వెల : 2.00


### ట్రంప్ దెబ్బకి వణికిపోతున్న చైనా కంపెనీలు
## భారత్‌కు డిస్కౌంట్ ఆఫర్స్




ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు ప్రపంచ దేశాలపై ప్రకటించిన టారిఫ్స్ పెద్ద ఆర్థిక ఉత్పాతానికి దారితీస్తుందని ఆర్థిక వేత్తల ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు.ఈ క్రమంలో చాలా దేశాలు అమెరికాతో వ్యాపార ఒప్పందాలకు క్యూ కట్టడంతో ట్రంప్ 75 దేశాలపై 90 రోజుల పాటు టారిఫ్స్ రిలీఫ్ ప్రకటించారు. అయితే ప్రతీకార సుంకాలు ప్రకటించిన చైనా విషయంలో మాత్రం ఎలాంటి కనికరం చూపటం లేదు అమెరికా. అయితే బేస్ 10 శాతం సుంకాలు కొనసాగుతాయని పేర్కొన్నారు.దీంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచంలో ఏదేశం పైనా విధించిన స్థాయిలో అత్యధికంగా 125 శాతం చైనా వస్తువులపై సుంకాలను ప్రకటించారు. ఇరు దేశాలు వెనక్కి తగ్గకపోవటంతో చైనాలోని వ్యాపారులు, తయారీదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితులకు అనుగుణంగా గ్లోబల్ సప్లై నెట్వర్క్ మార్పులకు గురవుతోంది. దీంతో అమెరికాలో చైనా ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు డిమాండ్ భారీగా పడిపోయింది.దీంతో చైనాలోని అనేక ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిలో ఉపయోగించే పార్ట్స్ తయారీ సంస్థలు ప్రస్తుతం భారతీయ సంస్థలకు తగ్గించిన రేట్లకు ఆఫర్ చేస్తున్నారు. దీంతో భారతదేశంలో టీవీలు, ఎలక్ట్రానిక్స్, స్మార్ట్ ఫోన్ల తయారీదారుల లాభాలు 2-3 శాతం పెరగవచ్చని తెలుస్తోంది. దీనిలో కొంత కస్టమర్లకు అందించటం ద్వారా చాలా కంపెనీలు తమ అమ్మకాలను పెంచుకోవాలని చూడవచ్చని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం ఇండియాలో వినియోగిస్తున్న ఎలక్ట్రానిక్ కాంపొనెంట్స్ లో 75 శాతం చైనా నుంచి దిగుమతి చేసుకున్నవి కావటంతో కంపెనీలకు ప్రయోజకరంగా ఉంటుందని తెలుస్తోంది.అమెరికా నుంచి ఆర్డర్ల మందగమనంతో చైనా సంస్థల వద్ద మంచి తగ్గింపులను కోరటానికి భారత కంపెనీలకు అవకాశం లభించిందని గోద్రేజ్ ఎంటర్ ప్రైజెస్ హెడ్ కమల్ నంది అన్నారు. భారత కంపెనీలు సహజంగా 2-3 నెలలకు సరిపడా పార్ట్స్ స్టాక్ చేస్తాయి. కానీ చైనా సంస్థలు అధిక స్టాక్స్ తో ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. ఇది భయాలకు దారితీస్తున్నందున 5 శాతం వరకు తగ్గింపులను భారత సంస్థలు పొందుతున్నాయి. దీంతో అమెరికాతో 127 బిలియన్ డాలర్ల మేర వ్యాపారం దెబ్బతినే అవకాశం ఉందని చైనా కంపెనీలు భావిస్తున్నాయి.

### బస్టాండ్ ను సందర్శించిన ఆర్టీసీ అధికారులు




హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బస్టాండ్ ను బుధవారం ఆర్టీసీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సాలోమాన్ సందర్శించారు.ఆర్టీసీ బస్టాండ్ ఆనుకొని ఉన్న దుకాణాల సముదాయాన్ని పరిశీలించారు. హైవే వెడల్పు వల్ల సెంటర్?లోని అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్థూపాన్ని ఎటువంటి ఆదేశాలు లేకుండానే ముల్కనూర్ బస్టాండ్ లోకి తరలించే ప్రయత్నం చేస్తున్నారన్న సమాచారంతో 20 రోజులుగా ఆర్టీసీ సిబ్బంది షాపింగ్ కాంప్లెక్స్ వెనుక ఉన్న స్థలంలో ఆర్టీసీ బస్సును నిలిపి సెక్యూరిటీ సిబ్బందితో పహారా కాస్తున్నారు.విషయం తెలుసుకున్న రాష్ట్ర అధికారులు ముల్కనూర్ బస్టాండ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఈడీ మాట్లాడుతూ టెండర్ల ద్వారా 18 షాపుల ఏర్పాటు ప్రక్రియ సత్వరమే పూర్తి చేయాలన్నారు. ప్రయాణికుల రద్దీపై ఆరా తీసి సరిపడా సౌకర్యాలు కల్పించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కరీంనగర్ రీజినల్ మేనేజర్ రాజు, డిప్యూటీ రీజినల్ మేనేజర్ భూపతిరెడ్డి, హుజూరాబాద్ డీఎం రవీందర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

### రాజన్న సన్నిధిలో నిత్యాన్నదాన సత్రం!




దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) తరహాలో భక్తులకు నిత్యాన్నదానం కోసం భవన నిర్మాణానికి ప్రభుత్వం బుధవారం టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది.ఆలయానికి సమీపంలో ఎకరంన్నర విస్తీర్ణంలో సువిశాల భవన నిర్మాణం చేపట్టనున్నారు. రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన టెంపుల్ కావడంతో ఇక్కడికి నిత్యం వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు.శివరాత్రి, ప్రత్యేక, పండుగ రోజుల్లో లక్షల సంఖ్యలో భక్తులు తరలొచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. అనంతరం నిత్యాన్నదాన సత్రంలో భోజనం చేయాలని భక్తులు తపిస్తుంటారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఎంత మంది వచ్చినా.. ప్రశాంతంగా భోజనం చేసేలా రెండు అంతస్తుల భవనం నిర్మించేందుకు ప్రణాళిక రూపొందించారు. నిత్యాన్నదాన సత్రం భవన నిర్మాణ బాధ్యతలు ఆర్ అండ్ బీకి అప్పగించారు.ఇప్పటికే భవన నిర్మాణం కోసం సర్కార్ రూ. 35 కోట్లు మంజూరు చేసింది. 1990లో దసరా రోజున వేములవాడలో భక్తుల కోసం నిత్యాన్నదాన పథకం ప్రారంభమైంది. అప్పటి నుంచి దాతల సహకారంతో సోమవారం 500 మందికి, శుక్రవారం 400 మందికి, మిగతా రోజుల్లో 200 మందికి భోజనం పెడుతున్నారు. అన్నదాన సత్రం నిర్వహణకు ట్రస్టులో ఇప్పటికే రూ.20 కోట్లు ఉన్నట్లు తెలిసింది. ఆ మొత్తాన్ని రూ.వంద కోట్లుగా చేయాలని ప్రణాళిక రూపొందించారు. అయితే నిత్యాన్నదానం కోసం గతంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తన కుటుంబం తరపున రూ. 40 లక్షలు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తన కుటుంబం తరపున రూ.10 లక్షలు ప్రకటించారు.

### స్కూళ్లకు సెలవులు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం




ఈ నెల 24 నుంచి ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ స్కూళ్లకు వేసవి సెలవులు ఇస్తున్నట్లు విద్యాశాఖ ప్రకటించింది. వేసవి సెలవులపై రకరకాల ప్రచారాలు జరుగుతున్న నేపథ్యంలో అధికారిక ప్రకటన విడుదల చేసింది.జూన్ 12న పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయని పేర్కొంది. అకడమిక్ క్యాలెండర్ ప్రకారమే షెడ్యూల్ను ఖరారు చేసినట్లు వెల్లడించింది.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు




**శంకరపట్నం:ఎప్రిల్ 10(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం తాడికల్ శివారులోని ఫ్లైఓవర్ దగ్గర ద్విచక్ర వాహనాన్ని కారు వెనుక నుంచి ఢీ కొట్టిన ఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గురిలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడగా.. ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సైదాపూర్ మండలం సోమవారం గ్రామపంచాయతీ పరిధిలోని గర్రెపల్లికి చెందిన కౌడగాని కిషన్ రావు,తన భార్య శోభ,కూతురు వరికెల అశ్వినితో కలిసి ద్విచక్ర వాహనంపై ఎల్లంపల్లి నుండి మానకొండూర్ మండలం నిజాయితీ గూడెంలో బంధువులు మృతి చెందితే అంత్యక్రియల కోసం వెళుతున్నారు.ఈ క్రమంలో ద్విచక్ర వాహనము తాడికల్ శివారులోని ఫ్లైఓవర్ వద్దకు చేరుకోగానే కారు నంబర్ 0882 గల కారు డ్రైవర్ సిరిసిల్లకు చెందిన ఇల్లందుల కనుకయ్య అతివేగంగా ఆజాగ్రత్తగా నడుపుతూ ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో కిషన్ రావుకు తలకు,అతని భార్య శోభకు తల తొంటి ఎముకకు,కూతురు అశ్వినికి రెండు కాళ్లకు కంటి వద్ద తీవ్రంగా గాయాలయ్యాయి . చికిత్స నిమిత్తం వీరిని 108 అంబులెన్స్ లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.శోభను మెరుగైన వైద్యం కోసం సన్ షైన్ హాస్పిటల్ కు తరలించారు. శోభ (50)చికిత్స పొందుతూ మృతి చెందిందని కిషన్ రావు బావ మరిది సైదాపూర్ మండలం ఎల్లంపల్లి కి చెందిన బూరాల సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొత్తపల్లి రవి తెలిపారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA



### ఘనంగా వరంగల్ ఎంపీ డా.కడియం
## కావ్య జన్మదిన వేడుకలు



హనుమకొండ జిల్లా ఏప్రిల్ 10(మనవార్త ప్రతినిధి):కనకదుర్గ కాలనీలోని వరంగల్ ఎంపీ క్యాంపు కార్యాలయంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య పుట్టినరోజు సందర్భంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యాంపు కార్యాలయంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ని పుష్పగుచ్చాలు, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**నార్సింగి(మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 10**

భారత రాజ్యాంగాన్ని విస్మరిస్తూ మహాత్మా గాంధీ త్యాగాలను మరిపింపజేస్తూ కేంద్ర ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండకడతామని జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ నార్సింగ్ మండల కోఆర్డినేటర్ రాజా గౌడ్ అన్నారు నార్సింగ్ మండలంలో నిర్వహించే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నార్సింగ్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నార్సింగ్ మండల కోఆర్డినేటర్ రాజా గౌడ్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో నాయకులు ఘనంగా సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఒకే కుటుంబంలా కలిసిమెలిసి ఉంటూ, పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపును తూచా తప్పకుండా పాటిస్తూ, కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు అన్నారు, బిజెపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించాలని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఎన్నం రాజేందర్ రెడ్డి, టిపిసిసి సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, మాజీ టెలికం బోర్డు మెంబర్ రాజేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కేశవులు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, మండల ఫిషర్మెన్ అధ్యక్షుడు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంటను చివరి గింజ వరకు కొంటాం




**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**

**వేములవాడ , ఏప్రిల్ 10 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని రుద్రంగి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరా సంస్థ లి ద్వార డీసీఎంఎస్ ,ఫ్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధ్యానం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు.

## రాజన్న ఆలయ గోశాలకు ఎండు గడ్డి విరాళం



**వేములవాడ , ఏప్రిల్ 10 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల వాస్తవ్యులు వంచ రవీందర్ రెడ్డి సాయి రెడ్డి రైతులు స్వామి వారిని దర్శించుకొని తిప్పాపురం గోశాలలో 5 ట్రాక్టర్ ల ఎండు గడ్డిని విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు.

## పేదోడి ఇంట్లో సన్న బియ్యం బువ్వ...



**-సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట్లో కలెక్టర్,ఎమ్మెల్యే భోజనం...**

**శంకరపట్నం:ఏప్రిల్10(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

తెలంగాణ ప్రభుత్వం ధనికులకైనా, పేదవాడికైనా ఒకే రకం బువ్వ తినాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి ఉగాది పర్వదినం నాడు సన్న బియ్యం పథకాన్ని రేషన్ దుకాణాల్లో ప్రారంభించారు.శంకరపట్నం మండలం వంకాయగూడెం గ్రామంలో చలిగంటి గణేష్-మమత ఇంట్లో సన్నబియ్యంతో వండిన భోజనాన్ని గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్,ప్రఫుల్ దేశాయ్ లు భోజనం చేశారు.పెంకుటిల్లులో నివాసముంటున్న గణేష్ ఇంటికి జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్లు, ఎమ్మెల్యే రావడంతో గణేష్ ఏర్పాటు చేసిన సన్న బియ్యం బువ్వను కుటుంబ సభ్యులతో కలిసి వీరు భోజనం చేశారు.అనంతరం సన్న బియ్యం పథకం గురించి మహిళలను ఎమ్మెల్యే,కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.గతంలో రేషన్ దుకాణాల్లో దొడ్డు బియ్యం అందిస్తే కొంతమంది తినలేక అమ్ముకున్నారని ముఖ్యమంత్రి ప్రారంభించిన సన్న బియ్యాన్ని రేషన్ దుకాణంలో తెచ్చుకుంటున్న పేదలమంతా సన్నబువ్వ కడుపునిండా తింటున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ భాస్కర్,ఎంపీడీవో కృష్ణ ప్రసాద్,ఎంపీవో ప్రభాకర్,డిప్యూటీ తహసిల్దార్ పార్థసారథి,మండల వైద్యాధికారి శ్రవణ్,మాజీ జెడ్పీటీసి బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాటా ఎంట్రీ నిధులను వెంటనే విడుదల చేయాలి



**శంకరపట్నం:ఏప్రిల్10 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

కుల గణన సర్వేని రాష్ట్ర ప్రభుత్వం టెంపరరీ డాటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా సుమారు 20 రోజుల వరకు ఎంపీడీవో ఆఫీసుల్లో నిరుద్యోగ యువతీ యువకులు విధులు నిర్వహించారు.దాదాపు 6 నెలలు కావస్తున్న ఇంతవరకు నిధులు విడుదల జాప్యంపై ఆవేదన వ్యక్తపరుస్తూ వెంటనే నిధులను విడుదల చేయాలని బీసీ సంఘం నాయకులు గురువారం ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాప్యం అవడం వల్లన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామని వెంటనే కలెక్టర్ ఫండ్స్ నుండి నిధులు విడుదల చేయాలని వారు కోరారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ సమస్య ఉన్నందున వెంటనే ప్రభుత్వం నిధులు విడుదల చేసి వారిని ఆదుకోవాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆపరేటర్లు రాజు,అలోక్,సాగర్,అభిరత్ తదితరులు పాల్గొనారు.

## అంబేద్కర్ విగ్రహాలకు మరమ్మతులు చేయాలి పిల్లి లాలయ్య



**బూర్గంపాడు /మనవార్త.**

బూర్గంపాడు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి జమలారెడ్డికి, మాల మహానాడు మండల అధ్యక్షుడు పిల్లి లాలయ వినతి పత్రాన్ని అందజేశారు. ఈనెల 14న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమం సందర్భంగా బూర్గంపహాడ్ మండలంలో ఉన్నఅన్ని గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు మరమ్మతులతో పాటు రంగులు వేయించాలని కోరారు. భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని ప్రతి పల్లెలో పండుగల నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పెరుమల్ల అజయ్, మహిళా నాయకురాలు పిల్లి ఆదిలక్ష్మి, లావణ్య, సంతోష్, సుధీర్, పిల్లి వెంకటేశ్వర్లు, అఖిల్, మరియు అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన డాక్టర్ మోహన్ నాయక్



**నిజాంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 10**

నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన స్వామి గౌడ్, అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ దృష్టికి తీసుకెళ్లడంతో దయ హృదయంతో స్పందించి వారి కుటుంబాన్ని గురువారం పరామర్శించి 25 కేజీల బియ్యం 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెల్ల లక్ష్మణ్ గౌడ్, భూమాగౌడ్,యాద గౌడ్,జేల్ల బాల్ రాజా గౌడ్, బుచ్చయ్య,అతికం సుమంత్,యాడారం నారా గౌడ్,వెంకట్ గౌడ్,రాజు నాయక్,మహేందర్ నాయక్, ఉపసర్పంచ్ బాబు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో సిసి రోడ్డు నిర్మాణ పనులు



**నిజాంపేట (మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 10**

నిజాంపేటమండల పరిధిలోని నస్కల్ గ్రామంలో అంతర్గత రోడ్లు సరిగా లేనందున గ్రామంలోని 8వ వార్డులో 7 లక్షల వ్యయంతో సీసీ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించారు. గ్రామంలో సిసి రోడ్ నిర్మాణ పనులకు సహకరించిన ఎమ్మెల్యే మైనాంపల్లి రోహిత్ రావుకు గ్రామస్తుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మా గౌడ్, కాశి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నంలో చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**శంకరపట్నం:ఏప్రిల్10 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండల కేంద్రంలోని మాధవ సాయి గార్డెన్స్ లో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు గురువారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు.మండలానికి చెందిన 50 మందికి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ.11,56,500 రూపాయల విలువ గల చెక్కులతోపాటు 132 మందికి కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను కూడా లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు.వివిధ పథకాల ద్వారా ప్రభుత్వం అందించే సహాయాలతో లబ్ధిపొందాలన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్,తహసీల్దార్ భాస్కర్, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కవ్వ పద్మ,కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి,ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొజ్జ చంద్రమౌళి,బీసీ సెల్ ప్రెసిడెంట్ రెడ్డి పవన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెపు అజయ్,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ఎండి షారుక్, నాయకులు హిస్సామొద్దీన్,గొడిషాల ప్రవీణ్, భూమ ప్రవీణ్,వివిధ గ్రామాల అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఉండటమే సొసైటీ పాలకవర్గం ధ్యేయం



**-రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ సొసైటీ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ సొసైటీ ద్వారా 5 కొనుగోలు కేంద్రాలు సిద్ధం...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 10 (మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ రైతులకు అందుబాటులో వుంది, వారికి సేవ చేయడమే ధ్యేయంగా పాల్వంచ సొసైటీ పాలకవర్గం పనిచేస్తున్నదని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు. అన్నారు. సొసైటీ కార్యాలయంలో గురువారం పాలకవర్గం సభ్యులు, వ్యవసాయ శాఖాధికారులతో కలిసి సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ రైతుల నుండి యాసంగి ధాన్యం కొనుగోలుకు పాల్వంచ సొసైటీ ద్వారా 5 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, రైతులు 17 తేమ శాతం మించకుండా కేంద్రానికి తీసుకురావాలన్నారు ఆధార్, బ్యాంకు ఖాతా బుక్, భూమికి సంబందించిన పత్రాలు తీసుకురావాలన్నారు. గత వారం రోజులుగా వర్షాలు కురుస్తున్నాయని, వ్యవసాయశాఖాధికారులు ఎల్లప్పుడూ అందుబాటులోఉండాలన్నారు.రైతులు సకాలంలో వడ్డీ చెల్లించి, వడ్డీ రాయితీని పొందాలని కొత్వాలకోరారు.ఈ కార్యక్రమాల్లో మండల వ్యవసాయ శాఖాధికారి %ా% శంభోశంకర్, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ్ మోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, మైనేని వెంకటేశ్వరరావు, సామా జనార్ధన రెడ్డి, నిమ్మల సువర్ణ, ఏ ఈ ఓ లు సత్యం, సుజాత, శాంతి, సొసైటీ సి ఈ ఓ జి.లక్ష్మీనారాయణ, సురేందర్ రెడ్డి, లక్ష్మి, శోభారాణిలి, తదితరులుహాపాల్గొన్నారు.

## కేజ్ కల్చర్ యూనిట్లను పరిశీలించిన కలెక్టర్..



**-నిర్వహణపై పలు సూచనల అందజేత...**

**వేములవాడ , ఏప్రిల్ 10 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

జిల్లాలోని మధ్య మానేర్ రిజర్వాయర్ జలాశయ పరిధిలో గల చీరవంచలో ఫిషిన్ ఫార్మ్ ఇండియా వారి ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన కేజ్ కల్చర్ ను యూనిట్లను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం తనిఖీ చేశారు. రిజర్వాయర్ లో వృత్తాకార, పది 10 మీటర్ల డయా సర్క్యులర్ బోనులు, ఎనిమిది 5%ఇ%5 మీటర్ల సైజు గల కేజ్ కల్చర్ ను యూనిట్లను ఏర్పాటు చేసి, దానిలో దాదాపు 4.2 లక్షల విత్తనాలను నిల్వ చేశారు. ప్రస్తుత మీడ్ మానేర్ రిజర్వాయర్ నీటి మట్టం తగ్గుముఖం పడుతుందని, ఎక్కువ పంజారాలను ఏర్పాటు చేయలేకపోతున్నామని, ప్రస్తుత నీటి మట్టం 8 టిఎంసిలు మాత్రమే ఉన్నందున వేసవి కాలం, పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా మరిన్ని హెచ్చుతగ్గులు సంభవించే అవకాశం ఉన్నదని, ఫిషిన్ ఫాం ప్రైవేట్ లిమిటెడ్ వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.మిడ్ మానేర్ రిజర్వాయర్ లో నీరు ఎక్కువ కాలం, అధిక లోతు ఉండి ఇతర జలచరాల భద్రతకు భంగం కాకుండా ఉండే అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేసుకొని కేజ్ కల్చర్ యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ అధికారి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నంలో ఎస్బిఐ బ్యాంకు ప్రారంభం



**–జిల్లాలో 44 ఎస్బిఐ బ్రాంచులు:రీజినల్ మేనేజర్ వెంకటేష్...**

**శంకరపట్నం:ఎప్రిల్10(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం కేశవపట్నంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకును ప్రారంభించారు.కరీంనగర్ సిరిసిల్ల జిల్లాలో 44 ఎస్బిఐ బ్రాంచుల్లో సేవలందిస్తున్నామని ఎస్బిఐ రీజినల్ మేనేజర్ వెంకటేష్ అన్నారు.శంకరపట్నం మండలం కేశవపట్నం బ్రాంచ్ ను కోటి రూపాయలతో ప్రపంచ తరహాలో బ్రాంచ్ ను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.బ్రాంచ్ ప్రారంభం సందర్భంగా ఖాతాదారులకు బ్యాంకు పాస్ బుక్ లను బ్రాంచ్ మేనేజర్ ప్రదీప్ తో కలిసి అందజేశారు. బ్యాంకులో ఖాతాదారులతో సమావేశం నిర్వహించారు. రైతులకు పంట రుణాలు , విద్యార్థులకు విదేశీ వేతనాల రుణాలు,వ్యాపారులకు వ్యాపారంలో అభివృద్ధి చెందేందుకు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఖాతాదారులు ప్రమాదవశాత్తు మృతి చెందితే 40 లక్షల ప్రీమియం చెల్లించే విధంగా పెన్షన్ సౌకర్యం ఉందని పేర్కొన్నారు.శంకరపట్నం మండలంలో వ్యాపారులు రైతులు కూలీలు మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలందించనునట్లు తెలిపారు.గ్రామాలలో ప్రజలు ఎస్బిఐ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.బ్యాంకులో 24 గంటలు క్యాష్ డిపాజిట్ మిషన్,విత్ డ్రా సౌకర్యం కల్పించినట్లు వివారించారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ప్రదీప్,క్యాషియర్ అజయ్, తహసిల్దార్ భాస్కర్,ఎస్సై కొత్తపల్లి రవి,వైద్యాధికారి శ్రావణ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు తనుకు ప్రభాకర్,గాజుల వెంకటేశ్వర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు మోత్కూరి సమ్మయ్య,గౌడిశాల రాజకోమురయ్య,గుర్రం రామస్వామి,వ్యాపారస్తులు తనుకు ఓంకారం,శంకర్ లింగం,బాబన్న,రవీందర్ రెడ్డి, మహేందర్,సోమేశ్వర్, కుమారస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల మరణించిన పలు కుటుంబాలను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి



**వేములవాడ , ఏప్రిల్ 10 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంఘం మాజీ అధ్యక్షులు కూర అంజిరెడ్డి తండ్రి కూర రాజిరెడ్డి ఇటీవల మరణించగా, వారి స్వగ్రామం తంగళ్ళ పెల్లి మండలం బద్దెనపెల్లిలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన వేములవాడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మరియు కొలిపాక నర్సయ్య, ముత్త మహేష్, వెంకట్ సాయి తదితరులు.

## శ్రీ సీతారామ చంద్ర స్వామి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఏనుగు మనోహర్ రెడ్డి



**వేములవాడ , ఏప్రిల్ 10 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వేములవాడ నియోజకవర్గంలోని కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో జరుగుతున్న, శ్రీ సీతారామ చంద్ర స్వామి, వారి ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుక %ిం% కల్యాణ మహోత్సవ వేడుకల్లో వేములవాడ బీఆర్ఎస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు తో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మరియు ప్రజా ప్రతినిధులు, నాయకులు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ



**నిజాంపేట(మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 10**

నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ రావు, భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తున్నామన్నారు. చల్మెడ గ్రామంలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్కు రెండు కోట్ల ముప్పై ఏడు లక్షల డెబ్బై మూడు వేల రూపాయల నిధులు కేటాయించి పనులు ప్రారంభించామన్నారు. పదేళ్లలో జరగని అభివృద్ధి పనులను త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇది మాటల ప్రభుత్వం కాదు చేతులలో చూపించే ప్రభుత్వం అని రానున్న రోజుల్లో నిజాంపేట మండలాన్ని మరింత అభివృద్ధి బాటలో తీర్చిదిద్దామన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ తాహసిల్దార్ రమ్యశ్రీ,ఎంపీడీవో రాజిరెడ్డి,విద్యుత్ శాఖ ఎస్.ఇ శంకరయ్య,రామాయంపేట ఏడిఈ యాదయ్య,డిఈ రాజు,ఏఇ గణేష్, మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, ముత్యం రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్,ఆలయ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి,డైరెక్టర్లు బాజా రమేష్, తుమ్మల రమేష్,రాజిరెడ్డి,పంజా మహేందర్,మధుసూదన్రెడ్డి,సత్యనారాయణ రెడ్డి, అబ్బా రెడ్డి,వెంకటేష్ గౌడ్, సులేమాన్, బోయిన చంద్రం,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**వేములవాడ ఏప్రిల్ 10 ( మన వార్త ప్రతినిధి పిట్టల దేవరాజ్)**

వేములవాడ: రాజన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజన్న ఆలయం ముందు భక్తులకు,అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది దాదాపు 150 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ అన్నదాన కార్యక్రమాన్ని వరి లక్ష్మణ్ చేతుల మీదుగా నిర్వహించామని ట్రస్ట్ సభ్యులు తెలిపారు ఇంకా మునుముందు సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి దాతలు ముందుకు రావాలని ట్రస్ట్ సభ్యులకు కోరారు ఈ కార్యక్రమంలో భాగంగా వరి లక్ష్మణ్ మాట్లాడుతూ రాజన్న చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించిన కొద్ది రోజులని అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని వరి లక్ష్మణ్ తెలిపారు.

## రాజయోగిని రతన్ మోహిని దాదికి నివాళులు అర్పించిన వేములవాడ శాఖ బ్రహ్మకుమారీ కుమారులు



**వేములవాడ ఏప్రిల్ 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

వేములవాడ: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ ఆధ్యాత్మిక సేవా సంస్థ ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయవిశ్వవిద్యాలయ అధినేత రాజయోగిని రతన్ మోహిని దాది కి బ్రహ్మకుమారీస్ వేములవాడ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో భాగంగా వేములవాడ సెంటర్ ఇన్చార్జి బి కే రమాదేవి మాట్లాడుతూ 13 ఏళ్ళ వయసులోనే బ్రహ్మకుమారిస్ లో చేరి ఆధ్యాత్మిక మార్గంలో పయనించారని ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంటర్ టీచర్లకు శిక్షణ ఇచ్చారని వారిచ్చిన ప్రేరణ ద్వారానే మేమందరం ఈశ్వరియ సేవ చేస్తున్నామని చెప్పారు మాజీ జెడ్పిటిసి లక్ష్మీపతి మాట్లాడుతూ దాది గారి సేవలు చాలా గొప్పవని అనేక పాదయాత్రలు దాదిగారు నిర్వహించారని పలు సందర్భాలలో మొత్తం 70 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేశారని ఆ పాదయాత్రలో నేను కూడా పాల్గొన్నానని అనేకమంది యువకులు తమ చెడు వ్యసనాలను ఈ పాదయాత్రలో వదిలేసారని ఇటువంటి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని వారు దాది జి సేవలను గుర్తుచేశారు వేములవాడ నియోజకవర్గం లోని వివిధ బ్రహ్మకుమారి కుమారులు దాది జి చిత్రపటానికి పూలమాలవేసి దాది జి కి నివాళులు అర్పించారు.

## సింహ గర్జనను ఖండిస్తున్న వేములవాడ నియోజకవర్గం మున్నూరు కాపు కుల బాంధవులు



**వేములవాడ ఏప్రిల్ 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

వేములవాడ:సింహ గర్జనను నిర్వహించుటకై సన్నాహక సమావేశమును ఈనెల 13వ తేదీన నిర్వహిస్తున్నారు ఇటీ సన్నాహక సమావేశమును, సింహగర్జనసమావేశమును కొండ దేవయ్య ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టినసమావేశమును వేముల నియోజకవర్గ మున్నూరు కాపు కుల బాంధవులు ముక్తకంఠంతోతీవ్రంగావ్యతిరేకిస్తున్నారు తెలంగాణ రాష్ట్రమున్నూరు కాపు అపెక్స్ కమిటీ చైర్మన్ ఆది శ్రీనివాస్ కి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా రాష్ట్ర స్థాయి సమావేశాలు నిర్వహించడం సరైనది కాదు అని తెలియజేస్తూ మేమందరము మీరు నిర్వహించే రాష్ట్రస్థాయి సింహగర్జనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేస్తున్నాము. వేములవాడ పట్టణంలో మున్నూరు కాపు కుల బంధువుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గ మున్నూరుకాపు కుల సంఘ సభ్యులు కుల బాంధవులు కుల పెద్దలు నాయకులు ఇట్టి సమావేశానికి హాజరై సింహగర్జన పట్ల తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు కొండ దేవయ్య మీరు కులానికి కట్టుబడి ఉండి ఏ ప్రభుత్వం ద్వారా అయినా కులానికి మరియు ప్రభుత్వానికి వారధి లాగా ఉంటూ సామాజిక సేవలు అందించేలాగా మీ ప్రవర్తన ఉండాలని కుల పెద్దలు సూచనలు చేస్తూ మీరు చేస్తున్న కొన్ని కార్యక్రమాలు మీకు నచ్చిన వ్యక్తులతో నిర్ణయం తీసుకోవడం సరైనది కాదంటూ సింహగర్జన లాంటి సమావేశాలు నిర్వహించడం కూడా సరైనది కాదు అని ఈ సమావేశంలో కుల పెద్దలు తెలియజేశారు ఇప్పటికైనా మీరు కులం పట్ల చిత్తశుద్ధి ఉన్నట్లయితే కుల బంధువుల అందరికీ న్యాయం జరిగే విధంగా విధంగా కృషి చేయగలరని ఈ సమావేశం ద్వారా కుల పెద్దలందరూ ముక్తకంఠంతో సింహగర్జనను వ్యతిరేకిస్తున్నామని తెలియజేస్తూ సమావేశంలో తీర్మానించారు ఈ సమావేశంలో పాల్గొన్న కుల పెద్దలు కుల సంఘం నాయకులు వేములవాడ పట్టణ సంఘం అధ్యక్షులు బింగి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, తూర్పు సంఘం అధ్యక్షులు కూరగాయల కొమరయ్య, కార్యవర్గ సభ్యులు పటేల్ సంఘం అధ్యక్షులు సార శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కుల పెద్దలు నామాల పోచెట్టి, నామాల లక్ష్మీరాజం, బింగి మహేష్, పుల్కం రాజు, చిలుక రమేష్, గోపు బాలరాజు, రైకనపేట క్రాంతి ఎర్రం రాజు, చెరుకు శంకర్, కోయినేని బాలయ్య, తోటరాజు, కూరగాయల ఆగయ్య,విద్యాసాగర్, ఎర్రం ఆగయ్య,సాయిని అంజయ్య, గోలి తిరుపతి,గురువయ్య కుల బాంధవులుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి



**–బాధితురాలికి ప్రభుత్వం అండగా ఉండాలి.ఐద్వా..**

**మల్కాజ్గిరి జిల్లా ఏప్రిల్ 10 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని:** మల్కాజ్గిరి నియోజకవర్గం పరిధిలో మౌలాలి డివిజన్ పిల్లి నర్సింగరావు నగర్ కాలనీ కమిటీ పిలుపు మేరకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన దుర్మార్గున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా కార్యదర్శి వినోద. 5వ మల్కాజ్గిరి మండల కార్యదర్శి పి. మంగ మాట్లాడుతూ. కాలనీలో నివాసం ఉంటున్న 11 సంవత్సరాల మైనర్ అమ్మాయి పై 60 సంవత్సరాల కిషన్ అనే వ్యక్తి దుర్మార్గపు ఆలోచనతో చిన్న పిల్ల అని కూడా చూడకుండా అత్యాచారం చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. 30 ఏళ్ల చరిత్రలో అక్కా చెల్లె అన్నా తమ్ముడు తండ్రి కూతురు లాగా అందరు కలిసిమెలిసి కాలనీలో ఉంటున్నారు. బాధితురాలు తండ్రి చనిపోవడంతో తల్లి ప్రైవేట్ డ్యూటీ కి వెళ్లడంతో ఆ సమయంలో వర్షం రావడంతో కాలనీ వారు ఎవరు బయటకు రాకపోవడం చూసుకొని మైనర్ బాలిక ఇంటికి వెళ్లి డోర్ పెట్టి అమ్మాయిని అత్యాచారం చేయడం అతి దుర్మార్గమైన అని అన్నారు. వాడిని తక్షణమే అభినంద శిక్షించాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం జరిగిన అమ్మాయి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలబడి అమ్మాయికి న్యాయం చేయాలని. అమ్మాయికి ఉచితంగా పై చదువు ల వరకు చదివించాలని ఆ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని. ప్రభుత్వ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.రాజలక్ష్మి .నజియా అనిత.షాహిన్.కే.పద్మ.నరసమ్మ.అంజమ్మ.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ఇల్లంతకుంట ఏప్రిల్ 10 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు పలు గ్రామాల్లో పెద్దలింగాపూర్,దాచారం,తెనుగువానిపల్లె,సిరికొండ,అనంతగిరి గ్రామాల్లో గురువారం రోజున వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళారులకు రైతులు వరి ధాన్యాన్ని అమ్ముకోవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మండల రెవెన్యూ అధికారి ఫరూక్,మండల వ్యవసాయ అధికారి సురేష్,ఏపీఎం కట్ట వాణిశ్రీ,ఆర్ఐ సంతోష్,మాజీ ఫ్యాక్స్ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,అల్లెపు రజినీకాంత్,కేతిరెడ్డి వెంకట్ రెడ్డి,కొమ్ముల నర్సింగం,కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కేతిరెడ్డి నవీన్ రెడ్డి,ఆయా గ్రామాల అధ్యక్షులు,మహిళా సంఘాల మహిళలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామాల రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ సమస్యను పరిష్కరించడానికి చర్యలు ప్రారంభించారు



**మల్కాజ్గిరి జిల్లా ఏప్రిల్ 10 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని:** మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని 133 డివిజన్ లోని కౌకూర్ రెడ్డి బస్తి బంగారు మైసమ్మ ఆలయంలో స్థల పరిశీలన జరిపించారు. డ్రైనేజీ వ్యవస్థ గురించి తీవ్రమైన ఆందోళనకు గురి అవుతున్న బస్తి వాసులు తరచుగా పొంగిపొర్లుతున్న కారణంగా స్థానిక వాసులు ఇబ్బంది పడుతుండడంతో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు సమస్యను పరిష్కరించడానికి చర్యలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు హెచ్ఎండబ్ల్యూఎస్. మేనేజర్ మల్లికార్జున్. వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్. తుడిమెళ్ళ మల్లికార్జున్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## అపెరల్ పార్క్ యూనిట్ లో ఏర్పాట్లు పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**-హాజరైన కలెక్టర్, ఎస్పీ..**

**వేములవాడ, ఏప్రిల్ 10 (మన వార్త ప్రతినిధి జాల సురేష్ రెడ్డి)**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో పంక్చుయేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్( టెక్స్ పోర్ట్) యూనిట్ ను శుక్రవారం రాష్ట్ర జిల్లా ఇన్చార్జి మంత్రి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లాకు రానున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం అపెరల్ పార్క్ ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బీ గితె, అధికారులతో కలిసి మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం విప్ మాట్లాడారు. మంత్రులు లిపంక్చుయేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్( టెక్స్ పోర్ట్) ను ప్రారంభించి, పరిశ్రమను పరిశీలిస్తారని వివరించారు. అనంతరం యూనిట్ లోని కార్మికులు, ఉద్యోగులతో ముఖా ముఖి ఉంటుందని, భోజనం చేసి, తిరుగు ప్రయాణం అవుతారని తెలిపారు. మంత్రుల రాక సందర్భంగా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఏర్పాట్ల పరిశీలనలో సిరిసిల్ల ఆర్డీవో రాధాబాయి, వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సీనియర్ కర సేవకులకు సత్కారంలి



**-ఎమర్జెన్సీ సమయంలో వారు అందించిన సేవలను కొనియాడిన రావల్లి శ్రీధర్...**

**వేములవాడ ఏప్రిల్ 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

వేములవాడ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా ఎమర్జెన్సీ సమయం నుండి బిజెపి కార్యకర్తలుగా ఎన్నో సేవలు అందించిన కర సేవకులుగా ఉన్నటువంటి సీనియర్ నాయకులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ ఎమర్జెన్సీ సమయంలో కరసేవకులు వారి సేవలు చిరస్మరణీయం వారు వేసిన బాటల్లోనే పార్టీ ఈ స్థాయి దాకా రావడానికి దోహదమయింది అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ బిజెపి పార్టీ ఆవిర్భావం నుండి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటూ నాతోపాటు నడిచి పార్టీ ఉన్నతికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ కరసేవకునైన వెంకన్న ఆచార్య తెగువ ఈనాటికీ మా కనుల ముందు కనిపించే అద్భుతమైన ఘటన వారిని ఈ ఒక్క రోజే సన్మానించడం కాకుండా వారి సేవలు ఇప్పటికీ గుర్తుంచుకోవడం జరుగుతుంది అన్నారు. అలాగే కనికరపు రాజయ్య మరియు చందనం వెంకటస్వామిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ నాయకులు బూత్ అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

## వేములవాడలో చాయి పే చర్చ కార్యక్రమంలో పాల్గొన్న చెన్నమనేని



**వేములవాడ ఏప్రిల్ 10 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు వేములవాడ పట్టణంలో చాయి పే చర్చ కార్యక్రమంలో వేములవాడ పట్టణ నూతన కమిటీ సభ్యులతో కాసేపు ముచ్చటించారు. పార్టీ అభ్యున్నతికి మీరందరూ కృషి చేయాలని ఆదేశించారు. జరిగింది అలాగే నూతనంగా ఎన్నికైన పట్టణ కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ తో పాటు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## హరీష్ రావుకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కౌంటర్



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**

హైదరాబాద్ గాంధీభవన్ లో గురువారం రోజు నిర్వహించిన విలేకరుల సమావేశంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణను కేసీఆర్ నిలబెట్టిండు , రేవంత్ రెడ్డి పడగొట్టిండు అని హరీష్ రావు అనడం విడ్డూరంగా ఉంది. కేసీఆర్ సాగు భాష మాట్లాడితే..రేవంత్ రెడ్డి చావు భాష మాట్లాడుదుండని అనడం వింతగా ఉంది. మిగులు రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పుల్లోకి తీసుకోపోయి పడగొట్టారు..మీరు పడగొట్టిన రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి నిలబెట్టాడు అది రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని మీరు గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ మిదా మీ కుటుంబం నిలబడింది.. కాదా. ఆయన పార్టీలో ఆయన పరిస్థితి ఏంటో..? ఆయనకే తెలియదు.? మామకు వారసుడనని హరీష్ రావు పగటి కలలు అంటున్నాడు. బి ఆర్ ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ మీటింగ్ సందర్భంగా నిన్న రాష్ట్ర వ్యాప్తంగా పెట్టిన పోస్టర్లలో హరీష్ రావు ఫొటో లేదు..ఆ సోయే లేదు. 2009 లోనే హరీష్ రావు కన్న కల చెదిరిపోయింది. మేన బామ్మర్ది కేటీఆర్ వచ్చాక హరీష్ రావు పరిస్థితి పార్టీలో అగమ్యగోచరంగా తయారైంది. రాష్ట్రంలో బూతు పితమహులు కేసీఆర్. కళ్ళు ఉండి చూడలేని , చెవులు ఉండి కూడా వినలేని కబోది హరీష్ రావు.కాంగ్రెస్ లో బీసీ పీసీసీ అధ్యక్షుడు గా ఉండు..బిఆర్ఎస్ లో బీసీకి ప్రెసిడెంట్ గా..గాని , కనీసం వర్కింగ్ పోస్ట్ అయినా ఇవ్వగలరా..? బిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సందర్భంగా నైనా బీసీ కాండేట్ ను పార్టీ అధ్యక్షుడుగా ప్రకటించండి..? కేటిఆర్ కూలి ఇచ్చి మరి గచ్చిబౌలి లో కంచే చుట్టూ బొమ్మలు వెయించాడని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

## సెర్ప్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించిన చరణ్ దాస్



**కొడిమ్యాల. ఏప్రిల్ 10 మనవార్త ప్రతినిధి శ్రీనివాస్**

ఈరోజు కొడిమ్యాల మండల కేంద్రంలోని స్థానిక సెర్ప్ కార్యాలయంలో కొడిమ్యాల మరియు మల్యాల మండలాలకు చెందిన పిఎం ఎఫ్ఎంఈ లబ్ధిదారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం జరిగింది.ఇట్టి శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు డిఆర్డిఓ మరియు కొడిమ్యాల మండలం ప్రత్యేక అధికారి చరణ్ దాస్ సార్ హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా వారు లబ్ధిదారులతో మాట్లాడుతూ పిఎం ఎఫ్ఎంఇ (ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థ) ద్వారా యూనిట్ మంజూరైన లబ్ధిదారులు కేటాయించిన ఆక్టివిటీని పూర్తిస్థాయిలో ఉపయోగించుకొని వ్యాపారంలో అభివృద్ధి చెందాలని అన్నారు. మార్కెటింగ్ సదుపాయాలు. ప్యాకింగ్. ఇతర లాభాల గురించి లబ్ధిదారులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిపిఎం వెంకటేశం సార్. శ్రీనిధి రీజినల్ మేనేజర్ రామ్ నారాయణ సార్. జిల్లా ఏపీఎం హుస్సేన్ సార్ .జిల్లా ట్రైనర్ రామకృష్ణ.మండల ఇన్చార్జి ఎపిఎం పద్మ. సీసీలు వీర కుమార్. స్వరూప.మంగ.శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ గీతాంజలి.మండల సమాఖ్య అధ్యక్షురాలు పద్మ. అకౌంటెంట్ సుకన్య . ఆపరేటర్ మాధవి మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి వేంకటేశ్వర స్వామికి ఘనంగా తిరుప్పావడ సేవ



**శోభాయిమానంగా స్వర్ణగిరీశున్ని నిత్య కళ్యాణ..**

**-స్వర్ణగిరిలో 3600 మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరణ..**

**-మాడ వీధుల్లో సుభాయ మానంగా శ్రీనివాసుడి తిరి వీధి ఉత్సవ సేవ..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**

కలియుగ ప్రత్యక్ష దైవమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో నేటి ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణాచార్యులు తెలిపారు. గురువారం సందర్భంగా సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం కోసం స్వామి వారికి జరిపే అన్న కూటోత్సవాన్నే తిరుప్పావడ సేవ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ సేవ జరుగుతుంది. స్వర్ణగిరీశునికి సుమారు 450 కిలోల అన్న ప్రసాదం అనగా లడ్డు , వడ , తదితర పిండివంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో స్వామివారికి అర్చించి కర్పూర మంగళహారతులను సమర్పిస్తారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 2800 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తులు తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులను సమర్పించగా శ్రీవారిని భక్తులు నయనానందకరంగా దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## సన్నబియ్యంతో వండిన భోజనాన్ని పేదవాడి ఇంట్లో తిన్న ప్రభుత్వ విప్



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం అమ్మనా బోలు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యంతో వండిన అన్నాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య నిరుపేద తెల్లా రేషన్ కార్డు లబ్ధిదారుల కుటుంబంతో కలసి గురువారం రోజు సహపంక్తి భోజనం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న సన్నబియ్యం చాలా బాగున్నాయని మహిళలు , ఆ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి , స్థానిక శాసనసభ్యులు బీర్ల అయిలయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**-యాదగిరిగుట్ట డిపో మేనేజర్ సి. ఎచ్. మురళీ కృష్ణ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**

వేసవి కాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చటానికి భువనగిరి బస్ స్టేషన్ నందు భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి భువనగిరి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను సద్వినియోగం చేసుకోవాలని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ సి. ఎచ్ మురళీ కృష్ణ అన్నారు. గురువారం రోజు భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ లో చలివేంద్రంను ప్రారంభించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి యాదాద్రి భువనగిరి జిల్లా ఆద్యాత్మిక కన్వీనర్ సోమ సీతా రాములు , భువనగిరి కన్వీనర్ సోమ కృష్ణమూర్తి , రచమల్ల వినోద్ , రాంచందర్ , పెంట బాలరాజు , సాయి క్రిష్ణా , చింతపండు రాజు , సోమ సరస్వతి , రాచమల్ల భాగ్యలక్ష్మి , సిహెచ్ దేవి , రమ్య , జయశ్రీ , అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ , గురువారం రోజు మజ్జిగ దాత నల్లా మాధురి దిలీప్ దంపతులు మరియు సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ...



**ఇల్లంతకుంట ఏప్రిల్ 10 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**


రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం రోజున జి.జి.హెచ్ సిరిసిల్ల ఆధ్వర్యంలో జరిగిన కంటి పరీక్షలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు కంటి అద్దాలు15 జతలు పంపిణి చేయడం జరిగింది.డాక్టర్ గౌస్ బాషా,డాక్టర్ ప్రమోద మాట్లాడుతూ పోషకాహర లోపం వలన కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.ప్రేమలత వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో కంటి అంధత్వ నివారణకు పోషకాహారం ప్రధానంగా విటమిన్ “ఏ” ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం రేణుక,ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు ఆర్.రమణారెడ్డి,ఎస్.మధుసూదన్ రావు,ఎం.మంజుల,ఐ.ప్రదీప్ రెడ్డి,పి.అనిల్ కుమార్,పి.సునీత,సి.హెచ్.పుష్పలత,ఏ.కవిత,పి. స్వప్న, సిహెచ్.సంపత్ రావ్,వి.సరిత,ఎస్.సుజాత దేవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చలి వేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి కార్పోరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 10 మన వార్తా జిల్లా ప్రతినిధి అంతోని** : అల్వాల్ డివిజన్ పరిధిలోని ఐ.జి.చౌరస్తా కొత్త బస్తీలో పి.జె.ఆర్ విగ్రహం వద్ద కూడలిలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ. ఎండలు తీవ్రతకు పనుల నిమిత్తం ప్రయాణం చేసే ప్రజలకు చల్లటి మంచినీటిని అందించాలనే సంకల్పం తో మల్కాజిగిరి నియోజకవర్గ లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని. బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు ముందుకు రావడం సంతోషంగా ఉందని, ఇలాగే నాయకులు ప్రతి విషయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ యం.బి.సిడెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్, డోలి.రమేష్,ఢిల్లీ పరమేష్,యాదగిరి గౌడ్, శోభన్ బాబు,సజీద్, శరణగిరి, అరవింద్, పులి రాజేందర్, పోచయ్య,మహేంద్ర,పవన్,రహ్మత్ అరుణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలను అన్ని రకాలుగా ఆదుకుంటాం...



**–కొడకండ్లలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.**

**–మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి..**

**గజ్వేల్ ఏప్రిల్ 10( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటామని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కొడకండ్ల శివారులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం రూ 2 లక్షల పంట రుణమాఫీతో రైతులు సంతోషంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. అంతే కాకుండా రైతులు పండించిన ప్రతి పంటను ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేస్తుండగా, దళారులను ఆశ్రయించి అన్నదాతలు నష్టపోవద్దని తెలిపారు. ముఖ్య%శీ%గా రైతులు అడిగిన ప్రతిచోట ధాన్యం కొనుగోళు చేపడుతుండగా, ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తేవాలని కోరారు. కాగా గ్రేడ్ మొదటి రకానికి రూ 2320, సాధారణ రకానికి రూ 2300 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. సన్న రకం ధాన్యానికి అదనంగా ప్రభుత్వం రూ 500 బోనస్ చెల్లిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి, మాజీ ఎంపీటీసీ అంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మన వార్త కథనానికి స్పందన...



**–రైల్వే వంతెన పైన ప్రమాదాలకు డివైడర్లు కారణమవుతున్నాయి అనే వార్త కథనానికి అధికారులు స్పందించారు...**

**జమ్మికుంట, ఏప్రిల్ 10( మన వార్త ప్రతినిధి):**

జమ్మికుంట రైల్వే వంతెన పై వాహనాలకు ఇబ్బంది లేకుండా రోడ్డు మధ్యలో గతంలో ఏర్పాటు చేసిన డివైడర్ పోల్స్ తెలుపు రంగు దుమ్ము పడి రంగు మసకబారాయి. డివైడర్ పోల్స్ కు పలురకాల గోడకత్రికలు అంటించడంతో ప్రమాదాలకు కారణమవుతున్నాయి. చీకట్లో వాహనదారులకు కనపడకుండా వాటికి ఢీకొని ప్రమాదాల బారినపడుతున్నారు. అధికారులు స్పందించి డివైడర్ పోల్స్ కు తెలుపు రంగు కలిగిన రేడియం స్టిక్కర్లు అంటించి వాహనదారులు ప్రమాదాలకు గురికాకుండా చూడాలని మన వార్త పత్రికలో వచ్చిన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించి పాత డివైడర్ల ను తొలగించి రేడియం స్టిక్కర్ లతో కూడిన నూతన డివైడర్ల ను ఏర్పాటు చేశారు. స్పందనకు వాహనదారులు ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

### అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను,ఇల్లు కోల్పోయి

## నిరాశ్రయులైన వారిని ఆదుకోవాలి



**–జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందించిన ములుగు మాజీ జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ బడే నాగజ్యోతి...**

**ములుగు ఏప్రిల్ 10 మనవార్త**

గురువారం రోజున ములుగు జిల్లా కలెక్టర్ టి.ఎస్.దివాకర్ ను కలిసి అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను,ఇల్లు కోల్పోయిన నిరాశ్రయులైన వారిని ఆదుకోవాలని మాజీ జెడ్పీ చైర్మన్ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి వినతి పత్రం అందించారు. ఆ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ ములుగు జిల్లాలలో అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేల రూపాయల చొప్పున అందించాలని అన్నారు. ఇల్లు కోల్పోయిన వారికి ఐదు లక్షల రూపాయలు తక్షణ ఆర్థిక సాయం అందించాలని వారిని కోరారు. మంగపేట మండలంలోని నరసింహసాగర్, తిమ్మంపేట, రమణక్కపేట చుట్టుపక్కల ప్రాంతాలలో మిర్చి, తోటలు భారీగా దెబ్బ తినడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని అధికారులు పంట నష్టం అంచనా వేసి సాయం అందించాలని అన్నారు. కన్నాయిగూడెం మండలంలో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలని అన్నారు. అదేవిధంగా గోవిందరావుపేట మండలంలోని పస్రా, బుసాపూర్, దుంపిల్ల గూడెం, కోట గడ్డ, రాంనగర్, చుట్టుపక్కల ప్రాంతాలలో మామిడి తోటలు, వరి పొలాలు, భారీగా పంట నష్టం జరిగిందని,అదేవిధంగా ఇల్లు కోల్పోయి నిరాశ్రయులైన వారికి తక్షణ సాయం అందించాలని కలెక్టర్ గారిని కోరారు.

## ఆదర్శ్ నగర్ లో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్గిరి జిల్లా ఏప్రిల్ 10 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ డివిజన్ ఆదర్శ్ నగర్ లో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. కాలనీ పర్యటించిన ఎమ్మెల్యే కు స్థానికులు విద్యుత్ తీగలు మరియు విద్యుత్ స్తంభాలు పక్కకు మార్చాలని, వర్షాకాలంలో రోడ్ల పై నీటి నిల్వ సమస్యను పరిష్కరించాలని ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచాలని కోరారు, స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులను వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ యం.బి.సి. డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ బి.ఆర్.ఎస్. నాయకులు యాదగిరి గౌడ్, ప్రేమ్ కుమార్, శరణ్ గిరి, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వర్గల్ మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**–రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి...**

**గజ్వేల్ ఏప్రిల్ 10( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

వర్గల్ తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ప్యాక్స్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, సీఈవో జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవసరమైన ప్రతిచోట ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. గ్రేడ్ వన్ ధాన్యానికి రూ 2320, సాధారణ రకానికి రూ 2300 మద్దతు ధర దక్కనున్నట్లు తెలిపారు. అలాగే సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు రూ 500 బోనస్ ప్రకటించినట్లు గుర్తు చేశారు. కాగా తునికి ఖల్సా, అంబర్ పేట, వేలూరు, నాచారం, మజీద్ పల్లి, నె%శీ%టూరు, మైలారం, పాములపర్తి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా, ఈ అవకాశాన్ని అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. రైతులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని, దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని వివరించారు.

## ప్రజాస్వామ్య రక్షణే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ లక్ష్యం




**–ఎమ్మెల్యే: కవ్వంపల్లి...**

**శంకరపట్నం:ఎప్రిల్10 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని,ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శంకరపట్నం మండలంలోని అంబాలపూర్, ఇప్పలపల్లి,కరీంపేట, గ్రామాలలో గురువారం జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన దేశ రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రాజ్యాంగం కేవలం పుస్తకం కాదని అంబేద్కర్,గాంధీ,పూలే లాంటి గొప్ప వాళ్ల ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు. పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగాన్ని బిజెపి పార్టీ అనగా తొక్కాలని చూస్తుందని విమర్శించారు. మండల, గ్రామస్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్,కొత్తగట్టు మత్స్య గిరింద్ర స్వామి ఆలయ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి,జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్,జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కవ్వ పద్మ,అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎండి షారుక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెపు అజయ్, బీసీ సెల్ ప్రెసిడెంట్ రెడ్డి పవన్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బొజ్జ చంద్రమౌళి,వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు ఎగుర్ల ఎల్లయ్య, బొల్లెడ జగన్ రెడ్డి,ఎగ్గని రమేష్,మొలంగూరి సదానందం,గొట్టే మధు, అమ్ముల ఓదెలు,నారాయణ రెడ్డి,ఉడిగే తిరుపతి,చింతి రెడ్డి రాజిరెడ్డి,బొంతల శ్రీనివాస్, నాయకులు కుంట తిరుపతి రెడ్డి,ఇసామోద్దీన్,మీర్జా అరీఫ్,గొడిశాల ప్రవీణ్,పూరెళ్ళ ప్రశాంత్,అన్నాడి తిరుపతి రెడ్డి, భూమ ప్రవీణ్,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



**–ఐ హెచ్ ఆర్ సి ములుగు జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న..**

**ములుగు ఏప్రిల్ 10 మనవార్త**

ములుగు జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేయగా ఆ సందర్భంగా బానోతు వెంకన్న మాట్లాడుతూ ఇటీవల అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులు పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం కురవడం వల్ల ఎకరానికి 40 వేల వరకు నష్టపోయారని వాపోయారు. దీనితోపాటు మామిడి,మిర్చి బొప్పాయి అరటి రైతులు ఎక్కువగా నష్టపోయారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 9100 ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ అధికారులు నివేదిక ఇచ్చారని,పంటను బట్టి నష్టపరిహారం అందే విధంగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని కోరారు. ఈదురుగాలి వర్షానికి దెబ్బతిన్న రేకుల ఇండ్లకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలినీ,కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం అమ్ముకోవడానికి వచ్చే రైతులకు అన్ని రకాల వసతులు కల్పించాలన్నారు. అకాల వర్షం కురిస్తే పంటను కాపాడుకోవడానికి టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య, సునీల్,ఉపాధ్యక్షులు కంచర్ల రాజు,ఆర్గనైజర్ సెక్రెటరీ సంజీవ,సహాయ కార్యదర్శి నందు కో కన్వీనర్ రుద్రబోయిన మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భాగస్వామ్య గ్రామీణ అంచనాపై ప్రజలకు అవగాహన..




**జమ్మికుంట, ఏప్రిల్ 10( మన వార్త ప్రతినిధి):**

భాగస్వామ్య గ్రామీణ అంచనాపై వ్యవసాయ విద్యార్థులు మోత్కులగూడెం ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్ఆర్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో పార్టిసిపేటరీ రూరల్ అప్రైజల్ (పిఆర్ఏ) గ్రామీణ విశ్లేషణాత్మక తులనం కార్యక్రమాన్ని కృషి విజ్ఞాన కేంద్రం విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ మహేష్ మరియు అశోక్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెంలో గురువారం నిర్వహించారు. పిఆర్ఏ లో విద్యార్థులు సోషల్ మ్యాపింగ్ వెన్ రేఖ చిత్రాలు వంటి వివిధ భాగస్వామ్య పద్ధతులను ఉపయోగించి స్థానిక సంఘంతో సమావేశమయ్యారు. ఈ పద్ధతులు సామాజిక, ఆర్థిక పరిస్థితులు, వనరుల పంపిణీ, సమాజ గతిశీలతను అర్థం చేసుకోవడంలో సాయపడుతుంది అన్నారు. విద్యార్థుల ప్రయత్నాలు ఈ ప్రాంతంలో స్థిరమైన వ్యవసాయాభివృద్ధికి కీలక సమస్యలను, అవకాశాలను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అగ్రికల్చర్ విద్యార్థులు మూడు నెలలుగా గ్రామంలో క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాలను ప్రదర్శించి రైతులకు, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ భూపాలరాజ్, ఆర్ ఏ డబ్ల్యు ఇ పి కో-ఆర్డినేటర్ శ్రీకర్ రెడ్డి, శాస్త్రవేత్త డా,,మహేష్, కే వి కే ఆర్ ఏ డబ్ల్యు ఇ పి కో-ఆర్డినేటర్ విష్ణువర్ధన్, అశోక్ గార్ల మార్గదర్శకత్వంతో విద్యార్థులు సాయి వెన్నెల, కీర్తన,అభినయ, వందన,విశేష ప్రీతి, అనూష, మేఘన, అభినయ,దక్షిత,సాయి ప్రసన్న, హారిణి, హారిక, హర్షిత, శృతి, వర్షిత, నిషా,సద్విత, మల్లీశ్వరి తదితరులు మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఎంపీ కడియం కావ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు



**హనుమకొండ జిల్లా ఏప్రిల్ 10(మనవార్త ప్రతినిధి):**వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కే దిలిప్ రాజ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య కి పుస్తకాలు బహుకరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి కట్కూరి రేవంత్ ,వర్ధన్నపేట నియోజక వర్గ ఉపాధ్యక్షులు బస్కే ప్రణయ్, కాజీపేట మండల ఉ పాధ్యక్షులు బోగి కృష్ణ , దాసరి కార్తీక్, జక్కుల రాజు, 45 వ డివిజన్ అధ్యక్షులు హరిచందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీ.టీ.ఎఫ్ మండల కమిటీ నియామకం..



**ఇల్లంతకుంట ఏప్రిల్ 10 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**
ఇల్లంతకుంట మండలం బహుజన టీచర్స్ ఫెడరేషన్ (బి.టి.ఎఫ్) మండల శాఖ అధ్యక్షునిగా తెలు వనరాజు స్కూల్ అసిస్టెంట్ తెలుగు గాలిపల్లి,మండల ప్రధాన కార్యదర్శిగా అడెపు సంపత్ కుమార్ ఎస్.జి.టి రామోజీపేటకు చెందిన పలువురు ఉపాధ్యాయులను నియమించినట్లు గురువారం రోజున సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కుమ్మరి మల్లేశం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రోల్ల రాజలింగం తెలిపారు.అనంతరం వీరి నియమాంకం పట్ల కొమ్ము రమేష్ రాష్ట్ర అధ్యక్షులు హర్షం వ్యక్తం చేస్తూ వారికి రాష్ట్ర శాఖ పక్షాన అభినందనలు తెలిపారు.నూతనంగా నియామకం కాబడిన మండల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు మండలంలో బి.టి.ఎఫ్ ను మరింత ఉన్నత స్థితికి తీసుకెళ్తామని రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము రమేష్ వారి సహకారంతో మండలంలోని ఉపాధ్యాయ సమస్యలు మా దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తార మార్గం కోసం ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు.

## పోషణ పక్షం విజయవంతం చేయాలి



**-ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి..**
**-పోషణ పక్షం గోడ పత్రికల ఆవిష్కరణ..**
**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్..**

**ములుగు ఏప్రిల్ 10 మనవార్త** పోషకాహార ప్రాముఖ్యతపై ఈనెల 22 వరకు నిర్వహించనున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో జిల్లా పోషణ పక్షం గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ పక్షం-2025 కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ నెల 8 నుండి 22 వరకు మహిలాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో అంగన్వాడి కేంద్రం, ప్రాజెక్ట్ జిల్లా స్థాయిలో (4) రకాల ప్రతి పాదిత నేపద్యాలు (మొదటి 1000 రోజులపై దృష్టి, లబ్దిదారుల మాడ్యుల్ ను ప్రజాదరణ పెంపొందించడం, పిల్లల్లో ఉభకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి) పైన వివిధ రకాలైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అందులో భాగంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్నహొ 4 ఐ సి డిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న 640 అంగన్వాడి కేంద్రంలలో ఆరు సంవత్సరంల లోపు చిన్నారులలో, గర్భిణులు, బాలింతలలో పోశాకాహరలోపంతో భాధ పడుతున్న వారిని గుర్తించి అంగన్వాడి కేంద్రాల ద్వార అందిస్తున్న పోషకాహారం ఇతర సేవలను పూర్తిగా వినియోగించుకోనేల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్ జి, జిల్లా సంక్షేమ అధికారిణి శిరీష, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, డి పి ఆర్ ఓ రఫీక్, తహసీల్దార్ విజయ భాస్కర్, సూపర్ వైజర్, పోషణ్ అభియాన్ కో ఆర్డి నేటర్స్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.హొ

## ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం అల్వాల్ ట్రాఫిక్ ఎస్ హెచ్ ఓ ఎ.నాగరాజు నిర్వహించారు




**మల్కాజ్గిరి జిల్లా ఏప్రిల్ 10 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నియమాలు మరియు నిబంధనల గురించి ఎస్ హెచ్ ఓ.ఎ.నాగరాజు అల్వాల్ ట్రాఫిక్ వివరించారు. సాధు వాస్వానీ ఇంటర్నేషనల్ స్కూల్ – కొంపల్లి లోని స్కూల్ బస్ డ్రైవర్లు మరియు హెల్పర్లు సిబ్బంది తో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో పాఠశాల పిల్లలను రవాణా చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను అంతే కాకుండా, మొబైల్ ఫోన్లు రాంగ్ సైడ్ డ్రైవింగ్‌ను ఖచ్చితంగా నివారించాలని.అన్ని బస్సులలో ఫ్రంట్ సైడ్ డౌన్ వ్యూ మిర్రర్ ఫైర్ డిటెక్టివ్ అలారం సిస్టమ్ ను ఏర్పాటు చేయాలని.పాఠశాల అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. మరియు డ్రైవర్లకు కనీసం 5 సంవత్సరాల డ్రైవింగ్ అనుభవం ఉండాలి. వయస్సు 60 సంవత్సరాల కంటే ఎక్కువ ఉండకూడదు. సూచనల ప్రకారం పాఠశాల అధికారులు ప్రతి బస్సులో 2 కెమెరాలను ఏర్పాటు చేశారు, అంటే 1.కెమెరా బస్సు లోపల2. కెమెరా బస్సు ముందు ఉంది భద్రత భద్రత కోసం అన్ని బస్సులకు సి సి.కెమెరాలను ఏర్పాటు చేయాలని అన్ని పాఠశాల కళాశాల అధికారులను ఎ. నాగరాజు ఎస్ హెచ్ ఓ అల్వాల్ ట్రాఫిక్ విజ్ఞప్తి చేశారు.

## ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ప్రణాళిక అధికారి బద్రీనాథ్



**చిన్న శంకరంపేట (మన వార్త ప్రతినిధి నరేందర్)ఏప్రిల్ 10** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఉన్న మాన్యువల్ రేన్ గేజ్, ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లను జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి బద్రీనాథ్ తనిఖీ చేశారు మెదక్ జిల్లాలోని 21 మండలాలలో ఉన్న ఇరవై ఒక్క మాన్యువల్ రైన్గేజ్, 36 ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లను, తనిఖీ చేయాలని మెదక్ జిల్లాలోని ముగ్గురు డివిజనల్ డిప్యూటీ గణాంక అధికారులను ఆదేశించడం జరిగిందని, అధికారుల ఆదేశాల మేరకు తనిఖీ చేయడం జరుగుతుందని, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి బద్రీనాథ్ తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ మన్నన్, మెదక్ డివిజనల్ డిప్యూటీ గణాంక అధికారి రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ప్రణాళిక అధికారి బద్రీనాథ్



**చిన్న శంకరంపేట (మన వార్త ప్రతినిధి నరేందర్)ఏప్రిల్ 10** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఉన్న మాన్యువల్ రేన్ గేజ్, ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లను జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి బద్రీనాథ్ తనిఖీ చేశారు మెదక్ జిల్లాలోని 21 మండలాలలో ఉన్న ఇరవై ఒక్క మాన్యువల్ రైన్గేజ్, 36 ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లను, తనిఖీ చేయాలని మెదక్ జిల్లాలోని ముగ్గురు డివిజనల్ డిప్యూటీ గణాంక అధికారులను ఆదేశించడం జరిగిందని, అధికారుల ఆదేశాల మేరకు తనిఖీ చేయడం జరుగుతుందని, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి బద్రీనాథ్ తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ మన్నన్, మెదక్ డివిజనల్ డిప్యూటీ గణాంక అధికారి రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ [టీజే యూ]మండల అధ్యక్షుడి జన్మదిన వేడుకలు




**కమలాపూర్ ఏప్రిల్ 10(మన వార్త ప్రతినిధి ఏలిమి రాజు)** హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం తెలంగాణ వాణి రిపోర్టర్, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ( టీజేయూ ) కమలాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్ జన్మదిన వేడుకలను స్థానిక ప్రెస్ క్లబ్ లో పాత్రికేయులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ( టీజేయూ ) రాష్ట్ర కార్యదర్శి డా,, మౌటం కుమారస్వామీ హాజరై మాట్లాడుతూ ప్రజల సమస్యలను అధికారుల, ప్రభుత్వ దృష్టి కి తీసుకెళ్లి తన కలం తో ప్రజల పక్షాన నిలబడే నికార్సైన జర్నలిస్ట్ రమాకాంత్ అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా రమాకాంత్ కి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు అందరూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రమాకాంత్ మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తోటి పాత్రికేయులకు తెలంగాణ వాణి దిన పత్రిక పాఠకులకు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ( టీజేయూ ) ప్రెస్ క్లబ్ మండల ఉపాధ్యక్షులు పుల్ల రాజేష్, జిల్లా కార్యదర్శి వెంగళ విజయ్ , మండల సంయుక్త కార్యదర్శి పుల్ల సందీప్ , సభ్యులు ఎర్రం రంజిత్ , డాకూరి రాజశేఖర్, ఏలిమి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టీజే యూ)మండల అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**కమలాపూర్ ఏప్రిల్ 10(మన వార్త ప్రతినిధి ఏలిమి రాజు)** హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం తెలంగాణ వాణి రిపోర్టర్, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ( టీజేయూ ) కమలాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్ జన్మదిన వేడుకలను స్థానిక ప్రెస్ క్లబ్ లో పాత్రికేయులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ( టీజేయూ ) రాష్ట్ర కార్యదర్శి డా,, మౌటం కుమారస్వామీ హాజరై మాట్లాడుతూ ప్రజల సమస్యలను అధికారుల, ప్రభుత్వ దృష్టి కి తీసుకెళ్లి తన కలం తో ప్రజల పక్షాన నిలబడే నికార్సైన జర్నలిస్ట్ రమాకాంత్ అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా రమాకాంత్ కి తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు అందరూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రమాకాంత్ మాట్లాడుతూ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తోటి పాత్రికేయులకు తెలంగాణ వాణి దిన పత్రిక పాఠకులకు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ( టీజేయూ ) ప్రెస్ క్లబ్ మండల ఉపాధ్యక్షులు పుల్ల రాజేష్, జిల్లా కార్యదర్శి వెంగళ విజయ్ , మండల సంయుక్త కార్యదర్శి పుల్ల సందీప్ , సభ్యులు ఎర్రం రంజిత్ , డాకూరి రాజశేఖర్, ఏలిమి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**వేములవాడ , ఏప్రిల్ 10 (మన వార్త ప్రతినిధి నందు రావు)** ఈ నెల 20 నుండి నిర్వహించనున్న ఇంటర్, పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో ఇంటర్ పదవ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణ పై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రశ్నపత్రాలను, కేంద్రాలకు తరలించే సమయంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఇతరులు ఎవరూ కూడా పరీక్షా కేంద్రాల్లో ఉండరాదని, గుర్తింపు పొందిన వారిని తప్ప ఎవరినీ కేంద్రాలకు అనుమతించరాదని ఆదేశించారు.ఇంటర్ పరీక్షల కోసం జిల్లాలో 4 సెంటర్లు (సిరిసిల్ల 2, వేములవాడ 2) ఏర్పాటు చేస్తున్నామని, 995 మంది అభ్యర్థులు మరియు 10వ తరగతి ఓపెన్ స్కూల్ పరీక్షల కోసం 1 సెంటర్ సిరిసిల్ల లో ఏర్పాటు చేస్తున్నామని, 264 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారని అన్నారు. వేసవి దృష్ట్యా వైద్య శాఖ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మహిళా పోలీస్ సిబ్బందికి డ్యూటీ కేటాయించాలని సూచించారు. కేంద్రాల్లో పరీక్ష రాసే వారికి అన్ని వసతులు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి జనార్ధన్ రావు, జిల్లా ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణ అధికారి , పోలీసు, వైద్య ఆరోగ్య, ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ, పోస్టల్, ఇంటర్మీడియట్ విద్య, ఆర్టీసీ సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద బాధితులకు అండగా నిలుస్తున్న ఆలయఫౌండేషన్



**-ఆలయఫౌండేషన్ సహకారంతో బాధితుని వీల్ చైర్ అందజేత..**

**జమ్మికుంట, ఏప్రిల్ 10( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపల్ పరిది ధర్మారం కు చెందిన శనిగరపు రాజయ్య అనారోగ్యానికి గురై
గతకొంతకాలంగా నడవలేక మంచానికే పరిమితమయ్యారు. ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత ను సంప్రదించగా ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ అధికారి చొరవతో బాధితునికి వీల్ చైర్ అందించారు.గత పది సంవత్సరాలుగా ఉమ్మడి కరీంనగర్ ,ఆదిలాబాద్, వరంగల్ జిల్లాలో విద్యా, వైద్యం మరియు ఉపాధి కార్యక్రమాలను చేస్తున్నామని,ప్రమాదంలో కాలు కొల్పెయిన వికలాంగులకు జైపూర్ ఫుట్ అందించడం,తలసేమియా వ్యాధి చిన్నారులకు కోసం రక్తదాన శిబిరాలు,గ్రామీణ , ఏజెన్సీ ప్రాంతంలో వైద్య శిబిరాలు నిర్వహించడం,కంటిచూపు లేని వారికోసం ఉచితంగా శాస్త్రచికిత్స లు చేయించడం వంటి కార్యకర్తలు జన్మభూమి పై మమకారంతో నిరుపేదలకు సేవ చేయడం సంతోషంగా ఉందని ఆలయఫౌండేషన్ పరికిపండ్ల నరహరి ఐఏఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజి కౌన్సిలర్ మరాపెల్లి భిక్షపతి,గునసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి...



**-ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ...**


**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి**
పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని ఐద్వా ఆధ్వర్యంలో గురువారం రోజు భువనగిరి పట్టణ ఇందిరమ్మ కాలనీలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ ప్రతి కుటుంబం రోజువారి వంట అవసరాలకు గ్యాస్ పై ఆధార పడుతుందని ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి పేద , మధ్యతరగతి ప్రజలపై తీవ్ర భారం పడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 400 రూపాయలు ఉన్న గ్యాస్ ధరలను దాదాపు 1100 రూపాయలు వరకు పెంచి ఎన్నికల సమయంలో 100 రూపాయలు తగ్గించి మళ్లీ ఇప్పుడు 50 రూపాయలు పెంచడం సరికాదని అన్నారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ నిత్యవసర ధరలను పెట్రోల్ , డీజిల్స్, గ్యాస్ ధరలను పెంచుతూ నిరుపేదలపై రోజురోజుకీ భారాలు మోపుతూ భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. పెంచిన నిత్యవసర ధరలు పెట్రోల్ , డీజిల్ , గ్యాస్ ధరలను తగ్గించకపోతే ఐద్వా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి , పట్టణ నాయకులు గౌటి మంగమ్మ , సైదమ్మ , కడబోయిన లక్ష్మీబాయి , బండారు లక్ష్మి , బొమ్మారం యశోద , బట్టు కృష్ణవేణి , షమీం , రేష్మ బేగం , ఆస్వియ , మైలారం మంజుల , సమీరా తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియాన్..



**జమ్మికుంట, ఏప్రిల్ 10( మన వార్త ప్రతినిధి):**
పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధి మెదరి వాడలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు చిరుధాన్యాలు,ఆకుకూరలు , పోషకవిలువలతోకూడిన ఆహారాన్ని గురించి అవగాహన కల్పించారు.గర్భిణీ స్త్రీలలో రక్త హీనత నివారణకు సంబంధించిన సూచనలు సలహాలు ఇచ్చారు.అదేవిధంగా వంద రోజుల గురించి తల్లులకు సూపర్వైజర్ అవగాహన కల్పించారు.అనంతరం ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన చేశారు. స్కూల్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ శిరీష, అంగన్వాడీ టీచర్ ఎం.కవిత,పద్మ,శారద, రమా తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ డివిజన్ లో రాత్రికి రాత్రే అక్రమ నల్లా కనెక్షన్లు



**-దరఖాస్తు లేకుండానే నిబంధనలకు విరుద్ధంగా నల్ల కనెక్షన్లు.**
**-అందిన కాడికి దండుకుంటున్న మేనేజర్ (ఏఈ),కిందిస్థాయి ఉద్యోగులు.**
**తెలంగాణస్టేట్ఇంచార్జ్, భాస్కర్ చారి,ఏప్రిల్10, మనవార్త.**
దరఖాస్తు చేసుకొని నెలలు నెలలు వేచి చూస్తే తప్ప రాని నల్ల కనెక్షన్లు మల్లాపూర్ నాగలక్ష్మి నగర్ లో మాత్రం నిబంధనలకు విరుద్ధంగా రాత్రికి రాత్రే పుట్టుకొస్తున్న అక్రమ నల్లా కనెక్షన్లు. మేనేజర్ (ఏఈ) కిందిస్థాయి ఉద్యోగులు అందిన కాడికి దండుకుంటూ మల్లాపూర్ నాగలక్ష్మి నగర్ లో అర్ధరాత్రి రోడ్లు తవ్వి అక్రమంగా వాటర్ పైప్ లైన్ కనెక్షన్లు ఇస్తున్నారని మండిపడుతున్న కాలనీవాసులు. ఎటువంటి దరఖాస్తు లేకుండానే నిబంధనలను సైతం తుంగలో తొక్కుతూ మేనేజర్(ఏఈ) కనుసైగలలో రాత్రికి రాత్రే అక్రమ నల్ల కనెక్షన్లు ఎలా ఇస్తారంటూ ఆగ్రహిస్తున్న స్థానికులు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు (ఏఈ) కాసులకు కక్కుర్తి పడకుండా దరఖాస్తు చేసుకొని నెలలు నెలలు వేచి చూస్తున్న వారిని ఇబ్బంది పెట్టకుండా నల్లా కనెక్షన్లు ఇవ్వాలని, లేనిపక్షంలో ఏఈ పై జిహెచ్ఎంసి కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్న నాగలక్ష్మి నగర్ కాలనీ వాసులు.

## ధాన్యం కొనుగోలు లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి



**-కలెక్టర్ సందీప్ కుమార్..**

**వేములవాడ , ఏప్రిల్ 10 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
జిల్లాలోని ఏవోలు, ఏఈవోలు నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ ధాన్యం కొనుగోలు లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. ధాన్యం సేకరణ,తేమశాతం గుర్తింపు, టోకెన్ల పంపిణీ, ఈ కేవైసీ, క్రాప్ బుకింగ్, మట్టి నమూనాల సేకరణ, విత్తనాల సేకరణ రైతు బీమా పిఎం కిసాన్ తదితర అంశాలపై జిల్లాలోని ఏవోలు, ఏఈవోలతో జిల్లా సమీకృత కార్యాలయం సమయంలో జిల్లా కలెక్టర్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పంట కోతలు పూర్తి అయిన రైతులకు టోకెన్లు అందజేయాలని, దానికి అనుగుణంగా ధాన్యాన్ని తేమ శాతం గుర్తించి కొనుగోలు చేయాలని ఆదేశించారు. పక్కా ప్రణాళిక ప్రకారం పనులు చేయాలని స్పష్టం చేశారు.జిల్లాలోని వ్యవసాయ అధికారులు రైతులకు తమతమ పరిధిలోని రైతు వేదికలు, కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని, రైతులకు సాగులో వస్తున్న ఆధునిక పద్ధతులు, మెలకువలు ఉత్పత్తి పెంచే సలహాలు సూచనలు అందించాలని,రైతుల ఈ.కే.వై.సి. 100% పూర్తి చేయాలనీ ఆదేశించారు.మట్టి నమూనాల సేకరణ, విత్తనాల ఎంపిక తదితర అంశాలపై తమ పరిధిలోని గ్రామాలకు వెళ్లి అవగాహన కల్పించాలని ఆదేశించారు. రూ. 2500 విలువైన ఎరువుల బస్తాలు ప్రభుత్వం సబ్సిడీపై 266 రూపాయలకు అందజేస్తుందని తెలిపారు.రైతులు కూడా ఒక ఎకరాకు రెండు బస్తాల యూరియా వినియోగిస్తే సరిపోతుందని తెలిపారు. ఎక్కువ మోతాదులో ఎరువులు వేస్తే పంట, అలాగే నేలకు కూడా ఇబ్బందులు వస్తాయని రాను రాను నేల నిసారమవుతుందని వివరించారు. అధికారుల సూచనల మేరకు ఎరువులు పురుగు మందులు వాడాలని స్పష్టం చేశారు. రైతులు తమకు ఉన్న నీటి వనరుల అంచనా తో పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. ఒకే పంటలు ఎప్పుడూ వేయకుండా మార్పిడి చేయాలని పేర్కొన్నారు. స్వల్పకాలిక పంటలను సాగు చేయాలని సూచించారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్, మే లో వడగళ్ల, అకాలవర్షాలతో రైతులు నష్టపోతున్నారని దీనిని నివారించేందుకు రైతులు 10 నుంచి 15 రోజుల ముందే రబీ(యాసంగి) సాగు పనులు మొదలుపెట్టాలని తెలిపారు జిల్లాలో రబీ(యాసంగి)లో మొత్తం ఒక లక్ష 81 వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారని వెల్లడించారు. దీనిలో 99% వారే సాగు చేశారని తెలిపారు. 2000 ఎకరాల్లో మొక్కజొన్న, మూడు వేల ఎకరాలు మిర్చి కూరగాయలు సాగు చేస్తున్నారని వివరించారు.కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జలి బేగం, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జునరావు, జిల్లాలోని ఏవోలు, ఏఈవో లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న వెంకటయ్య గౌడ్



**ఏప్రిల్ 10 మన వార్తా ప్రతినిధి**
జనని ఫౌండేషన్ పేరుతో గ్రామాభివృద్ధికి నాంది పలుకుతున్నాడు మాడుగుల మండలం కలకొండ గ్రామం అతను రాజకీయ నాయకుడు కాదు.అణగారిన వర్గం నుండి వచ్చిన సాధారణ వ్యక్తి.రాజకీయాలకు అతీతంగా ప్రజల కోసం,గ్రామం కోసం గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతున్నాడు.అతనే కల్వకుర్తి నియోజకవర్గ మాడ్గుల మండలం కలకొండ గ్రామానికి చెందిన వెంకటయ్య గౌడ్.ఆయన ప్రధానంగా మన ఊరు- మన అభివృద్ధిఅనేనినాదంతోముందుకుసాగుతున్నాడు.ఇంకా వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం డబ్బుకు వెనకాడకుండా తన సొంత నిధులతో గ్రామ అభివృద్ధినిచేస్తున్నాడు.తనను చూసి తనతోపాటు గ్రామ నాయకులు,పెద్దలు,యువకులు ముందుకు వచ్చి గ్రామ అభివృద్ధికోసంపాటుపడదామన్నారు.మహాత్మా గాంధీ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని ఆనాడు చెప్పారన్నారు.తన కూతురు జనని జ్ఞాపకారంగా జనని ఫౌండేషన్ ద్వారా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల్లో నిరుపయోగంగా ఉన్నటువంటి మూత్రశాలలను గత పాలకులు మూత్రశాలలను నిర్మించమని పాఠశాల యాజమాన్యం కోరగా వారు స్పందించకపోవడంతో తనవంతుగా నాలుగు మూత్రశాలలను నిర్మించాను. అలాగే పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ప్యాడ్ లు,పెన్నులు అందించడం జరిగింది.అదేవిధంగా జనని స్మార్థకార్థముగా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించాము.టోర్నమెంటులో గెలుపొందిన మొదటి జట్టుకు ప్రథమ బహుమతిగా రూ. 21,000/-,ద్వితీయ బహుమతిగారూ. 16,000/- అందించడం జరిగింది.తమ గ్రామంలో గత 15 సంవత్సరాలుగా గొడవలకు అశాంతికి నిలయముగా ఉండేది. శాంతి భద్రతలను పరిరక్షించేందుకు మాడుగుల పోలీసు వారు తనను సంప్రదించగా తనవంతుగా కలకొండ గ్రామంలో 24 సీసీ కెమెరాలను శాంతి భద్రతల కోసం ఏర్పాటు చేయడం జరిగింది.ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నటువంటి కలకొండ - శనగలగుట్ట 3 కిలోమీటర్లు ఉన్నటువంటి ఈ రోడ్డును మట్టి పోసి చెదును చేయడం జరిగింది.కలకొండ - మాడుగుల రోడ్డు 7 కిలోమీటర్ల వరకు రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లను తన సొంత నిధులతో తొలగించాను.గ్రామాల్లో గ్రామాల పేర్లతో ఉండేటటువంటి గ్రామాల పేర్లతో సూచిక బోర్డులను ఏర్పాటుచేయడంజరిగింది.గ్రామంలో మరణించిన లేదా ప్రమాదం సంభవించి ఆర్థిక ఇబ్బందులతో ఉన్న కుటుంబాలకు నేనున్నానంటూ తనవంతుగా ప్రతి కుటుంబానికి ఇప్పటికి వరకు రూ.5,000/- చొప్పున దాదాపు 30 కుటుంబాలకు ఆర్థిక సాయం అందచేస్తున్నాను.నిరంతరం గ్రామం కోసం,గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతున్నానని అందుకు గాను తనకు రూ.2,40,000 /- లతో జనని ఫౌండేషన్ పేరుతో తను పుట్టిన గడ్డకు,గ్రామం మీద ఉన్న ప్రేమతో ఏదో ఒకటి చేయాలని గ్రామ అభివృద్ధి చేయాలని దృఢ నిశ్చయంతో ముందుకు వెళ్తున్నాను.రాబోయే కాలంలో గ్రామ ప్రజలు తనను దీవించాలని,మరింత గ్రామాభివృద్ధికి తనతోపాటు అండగా ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## లాడ్జి యజమానులు బస కోసం వచ్చే వారి దృష్ట్యా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



**-లాడ్జి లలో ఉండటానికి వచ్చే వారి వివరాలు తప్పకుండా నమోదు చేయాలి.**
**-లాడ్జిల కేంద్రగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు...**
**-వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి...**

**వేములవాడ ఏప్రిల్ 10 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**
వేములవాడ పట్టణ పరిధిలోని స్థానిక ఫంక్షన్ హాల్ లో వేములవాడ పట్టణ పరిధిలోకి లాడ్జి యజమానులతో సమావేశం నిర్వహించి లాడ్జిలలో ఉండటానికి వచ్చిన వారి భద్రత దృష్ట్యా తీసుకోవాలసిన చర్యలపై దిశ నిర్దేశం చేసిన ఏఎస్పీ ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ..లాడ్జిలలో అసాంఘిక కార్యాలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని,పోలీస్ శాఖ లాడ్జిలలో ఎప్పటికప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,లాడ్జిలలో బసకోసం వచ్చే వారి ఆధార్ కార్డులు,ఇతర ఐడెంటిటీ కార్డులు తప్పకుండ తీసుకోవాలని,లాడ్జిలో భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని,ఎవరైన కొత్తవారు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి సమచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ,సిబ్బంది పాల్గొన్నారు.

## యూనిట్ వెరిఫికేషన్ మొదలుపెట్టాలని అధికారులకు వినతి..




**జమ్మికుంట, ఏప్రిల్ 10( మన వార్త ప్రతినిధి):**
దళితబంధు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో దళితబంధు రెండవ విడత నిధులకు సంబందించిన గ్రౌండింగ్ ప్రక్రియ మొదలుపెట్టలని స్థానిక జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మరియు జమ్మికుంట ఎంపీడీఓ లకు యూనిట్ వెరిఫికేషన్ వెంటనే మొదలుపెట్టాలని వినతిపత్రం అందజేశారు .జిల్లా కలెక్టర్ నుండి యూనిట్ వెరిఫికేషన్ చేయాలనీ ఆదేశాల వచ్చిన కూడా అధికారులు దళితబంధు విషయంలో కొంచం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇది ముమ్మాటికీ దళితులను మభ్యపెట్టాలని ప్రభుత్వం చేస్తున్న కుట్ర గతంలో రోడడెక్కి ఎన్నో పోరాటాలు చేసి చివరికి ప్రభుత్వమే దిగివచ్చి దళితబందు మంజూరు చేయాలనీ జనవరి 27న %ూజ% కార్పొరేషన్ %జుణ% నిండి ఆర్డర్ కాపీ రిలీజ్ చేసింది అయిన కూడా అధికారులు దీనపై ఏలాంటి ప్రక్రియ మొదలుపెట్టడం లేదు అంబేద్కర్ జయంతి లోపు దళితబందు గ్రౌండింగ్ మొదలుట్టకపోతే మళ్ళీ 5000 కుటుంబాలతో రోడడెక్కి పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నాం స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ వచ్చేలోపే దళితబందు మంజూరు పూర్తిస్థాయిలో అయిపోయే విదంగా ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని దళితబందు సాధన సమితి హుజురాబాద్ నియోజకవర్గం సభ్యులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దళితబందు సాధన సమితి నియోజకవర్గ ఇంచార్జ్ కోలుగూరి సురేష్, కోలుగూరి నరేష్, అకినపల్లి ఆకాష్, సరిగోమ్ముల విజయ్, అకినపల్లి శిరీష, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.